వైభవంగా వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

- ధ్వజారోహణంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం

పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం

మక్తల్, అక్టోబర్ 3: పట్ట ణంలోని బ్రాహ్మ ణవాడిలో వెలిసిన లక్ష్మీవేంక టేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు గురువా రం వైభవంగా ప్రారం భమ య్యాయి. నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం ప్రారంభమైన బ్రహ్మోత్సవాల ధ్వజా రోహణ కార్యక్రమానికి మాజీ ఎమ్మె ల్యే పాల్గొ ని ప్రత్యేక పూజలు చేశారు. అర్చ కులు శ్యాంసుందర్ జోషి, ఆచారి రవీంద్రా చార్యులు ప్రత్యేక పూజల అనంతరం స్వా మివారి తీర్థప్రసాదాలను అంద జేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం మాట్లా డుతూ.. బ్రాహ్మణవాడిలో నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా స్వామివారి ఆలయ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 59సంవత్స రాల బ్రహ్మోత్సవాలు నిర్వహిం చడం ఆ నందంగా ఉందన్నారు. అర్చకుడు శ్యాం సుందర్ జోషి మాట్లాడుతూ.. మూడో తేదీ నుంచి ఈనెల 12వ తేదీ వరకు ఆల యంలో రోజువారీ కార్య క్రమాలు కనుల పండువగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నా రు. గురువారం ఉదయం 8 గంటలకు ధ్వ జారోహణం, సాయంత్రం 6:15గంటలకు శేషవాహన సేవ నిర్వహించారు. 13వ తేదీ ఆదివారం ఉదయం స్వామివారికి చక్ర స్నానం, ధ్వజ అవరోహణంతో బ్రహ్మోత్స వాలు పూర్త వుతాయని పేర్కొన్నారు.

డీఎస్సీ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన

- డైట్ శిక్షణా కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్జేడీ విజయలక్ష్మి

డైట్‌లో ధ్రువపత్రాల పరిశీలన వివరాలు సేకరిస్తున్న ఆర్జేడీ విజయలక్ష్మి

మహ బూబ్‌నగర్ విద్యావి భాగం, అక్టోబర్ 3: డీఎస్సీ-2024 అభ్యర్థుల ధ్రువపత్రాల పరి శీలన మహ బూబ్‌నగర్ జిల్లా కేంద్రం మెట్టుగడ్డలోని డైట్ కళా శాలలో కొన సాగు తున్నది. సీఎంవో డా.బైకని బాలుయాదవ్ పర్యవేక్షణలో గురువారం నిర్వహించిన ధ్రువపత్రాల పరిశీలనకు మొత్తం 217 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఎస్ఏ తెలుగు-15, ఎస్ఏ హిందీ-8, ఎస్ఏ సోషల్-16, ఎస్ఏ మ్యాథ్స్ (తెలుగు-ఉర్దూ మీడియం)-16, ఎస్ఏ ఫిజికల్ సైన్స్-12, ఎస్ఏ ఫిజికల్ ఎడ్యు కేషన్-2, పీఈటీ-8, ఎస్జీటీ-140 మంది అభ్యర్థుల ధ్రువపత్రాలు ప్రత్యేక కౌంటర్లలో సీనియర్ జీహె చ్‌ఎం, సీనియర్ అసి స్టెంట్, పీడీలు పరిశీలించారు. ధ్రువపత్రాల పరిశీలనను ఆర్జేడీ విజయలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేసి ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. అభ్య ర్థుల సందేహాలు నివృత్తి చేస్తూనే దస్త్రాల నిశిత పరిశీలన పకడ్బందీగా నిర్వహిం చడం సంతో షంగా ఉందన్నారు. కార్యక్ర మంలో డీఈవో కార్యాలయ సూపరిం టెం డెంట్ శంభుప్రసాద్ పాల్గొన్నారు.

నారాయణపేటలో..

నారాయ ణపేట రూరల్, అక్టోబర్ 3: జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌లో నిర్వ హిస్తున్న డీఎస్సీ అభ్యర్థుల ధ్రువపత్రాల వెరి ఫికేషన్‌ను గురువారం విద్యా శాఖఆర్ జేడీ విజయలక్ష్మి పేట కలెక్టర్ సిక్తాప ట్నాయ క్‌తో కలిసి పరి శీలించారు. ఈ సందర్భంగా ధ్రువపత్రాల వెరిఫికేషన్‌కు ఏర్పాటు చేసిన కౌంటర్ల వివరాలు, ఏర్పాట్లను డీఈవో అ బ్దుల్ గని వివరించారు. అలాగే ఇబ్బందు లు తలెత్తకుండా పీఆర్టీయూ టీఎస్, తపస్ సంఘాలు ఏర్పాటు చేసిన సహాయ కేంద్రా లను కూడా ఆర్‌జేడీ, కలెక్టర్ పరిశీలించి ఇ లాంటి కేంద్రాలు ఏర్పాటు చేసి సూచనలు, సల హాలను ఇవ్వడం అభినంద నీయమ న్నారు. కార్యక్రమంలో విద్యా శాఖ అధికా రులు శ్రీనివాస్, రాజేంద్రకుమార్, భాను ప్రకాశ్, ఆయా సంఘాల అధ్యక్ష, కార్యద ర్శులు జనార్దన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శేర్‌కృష్ణా రెడ్డి, నర్సింహ, రఘువీర్, జనార్దన్, భాస్క ర్‌రెడ్డి, కుర్మన్న తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు సిద్ధం చేయాలి

- పేట కలెక్టర్ సిక్తాపట్నాయక్

మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట టౌన్, అక్టోబర్ 3: ధాన్యం కొను గోలు కేంద్రాల్లో వారం రోజుల్లో మౌలిక సదుపాయాలు సిద్ధం చేయాలని కలెక్టర్ సిక్తాప ట్నాయక్ పేర్కొన్నారు. గురు వారం ధాన్యం కొను గోలు ఏర్పాట్లు, డీ ఎస్సీ సర్టిఫికెట్ వెరి ఫికేషన్, అపాయిం ట్ మెంట్ ఆర్డర్ల ప్రక్రియపై హైదరాబాద్ నుం చి సీఎం రేవం త్‌రెడ్డి కలెక్టర్లతో ఏర్పాటు చేసిన వీసీకి ఎస్పీ యోగేశ్ గౌతమ్‌తో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. అనంతరం అధికా రులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లా డారు. జిల్లాలో ప్రతిపాదించిన కొను గోలు కేం ద్రాల్లో అవసరాలను పరిశీలించి మరిన్ని కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల న్నారు. ఏఈవోలు రైతు సాగుచేసిన సన్న రకం వచ్చిన దిగుబడి వివరాలను ధ్రువీక రించాలన్నారు. అవసరం మేరకు టార్పా లిన్లు, గన్నీ బ్యాగులు అందు బాటులో ఉంచుకోవాలన్నారు. అంతరాష్ట్ర చెక్‌పో స్టుల వద్ద అప్రమత్తంగా ఉండాలన్నారు. వీసీలో అదనపు కలెక్టర్ అశో క్‌కుమార్, ట్రైనీ కలెక్టర్ గరిమనరుల, ఆర్డీవో మధు మోహన్, ఆర్డీవో మేఘాగాంధీ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో రాణించాలి

నారాయణపేట టౌన్, అక్టోబర్ 3: జాతీ య స్థాయి పరుగుపందెంలో రాణించేలా కృషిచేయాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. గతనెల 28న హైదరాబా ద్‌లో నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి రెడ్‌రన్ 2024 (అవేర్‌నెస్ రన్ టూ ఫైట్ అగేనెస్ట్ హెచ్ ఐవీ, ఎయిడ్స్) పోటీలు నిర్వ హించారు. ఈ పోటీల్లో పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళా శాల విద్యార్థి కిరణ్‌కుమార్ పాల్గొని రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచా రు. గురువారం కలెక్ట రేట్‌లో కలెక్టర్ సిక్తాప ట్నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలువగా కలెక్టర్ విద్యార్థి కిర ణ్‌కుమార్‌ను అభినం దించి శాలువా, మెమెం టోతో సన్మానిం చారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అబ్దుల్ ఖలీల్, బీసీ కళా శాల హాస్టల్ వార్డెన్ మసూద్ తదితరులు పాల్గొన్నారు.

బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా జ్యోతి



జడ్చర్ల, అక్టోబర్ 3 : జడ్చర్లలోని బాదేపల్లి వ్యవ సాయ మార్కెట్ చైర్‌పర్సన్‌గా తంగెళ్ల పల్లి జ్యోతిఅల్వాల్ రెడ్డి ఎంపిక య్యారు. చైర్‌పర్సన్‌తోపాటు 13మంది డైరెక్టర్లను ఎంపిక చేశారు. ఇందుకు సంబ ంధించిన జీవోను మార్కెటిం గ్‌శాఖ గురువారం విడు దల చేశారు. మార్కెట్ చైర్‌పర్సన్‌గా మిడ్జిల్ మండల కేంద్రానికి చెందిన తంగెళ్ల జ్యోతి అల్వాల్‌రెడ్డి, వైస్ చైర్మన్‌గా రాజేందర్ గౌడ్, డైరెక్టర్లుగా వనం కృష్ణయ్య, ముడావత్ రాజునాయక్, కురుమిద్దె యాకూబ్, లక్ష్మ య్య, ఎండీ ఖాజా అలీమొద్దీన్, సత్యానా రా యణగౌడ్, నల్లనారాయణ రెడ్డి, కొంగళి యాదయ్య, ద్యా ప శ్రీనివా స్‌రెడ్డి, బంగారయ్య, సంకల సునీల్, శివ్వ కిశోర్‌ను ఎంపిక చేశారు. కమిటీలో డైరెక్టర్లతోపాటు పీఏసీసీఎస్ చైర్మన్, జిల్లా మార్కెటింగ్ అధికారి, వ్యవసాయ శాఖ స హాయ సంచాలకులు, మున్సిపల్ చైర్మన్ తదితరులు సభ్యులుగా ఉంటారు.

మహిళా శక్తి క్యాంటీన్ నిర్మాణానికి భూమిపూజ

ఊట్కూర్, అక్టోబర్ 3 : మండల కేంద్రం లోని తాసీల్దార్ కార్యాలయ ఆవర ణలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ నిర్మాణం పనులకు గురువారం తాసీల్దార్ చింత రవి భూమిపూజ చేసి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రా మీణ మహి ళలు ఆర్థికా భివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రోత్సాహకాలను అంది స్తోందన్నారు. ప్రభుత్వ ప్రోత్సాహకా లను మహిళా సంఘాల సభ్యులు సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. కార్య క్రమంలో ఐకేపీ ఏపీఎం నిర్మల, మాజీ జెడ్పీటీసీలు అరవిం ద్‌కుమార్, అశో క్‌గౌడ్, మాజీ సర్పంచ్ భాస్కర్, సీనియర్ అసి స్టెంట్ రాఘవేంద్రా రెడ్డి, ఆర్ఐ శ్రావణ్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి శిక్షణ

నవాబ్‌పేట, అక్టోబర్ 3 : మండలంలోని గ్రామాల్లో నీటిని సరఫరా చేసే సహాకులకు నేటి నుంచి 8వ తేదీ వరకు ఎంపీడీవో కార్యాలయంలో శిక్షణ శిబిరాన్ని నిర్వహిం చనున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ షమీయు ల్లాఖాన్ తెలిపారు. నీటి సరఫరాలో తీ సు కోవాల్సిన జాగ్రత్తలపై వివరించనున్నారు.

రైతులను ఆదుకోవాలి

మరికల్,/ధన్వాడ, అక్టోబర్ 3 : ఇటీవల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మరికల్ మండల కేంద్రంలో సీపీఐ నాయకులు తాసీల్దార్ జమీల్‌కు వినతిపత్రం అందజేశారు. రైతుల కు ఎకరాకు రూ.25వేలు ఇవ్వాలని డి మాండ్ చేశారు. ధన్వాడలో రైతులు పత్తి పంటకు గిట్టుబాటు ధరను కల్పించాలని డిమాండ్ చేశారు.

మహబూబ్‌నగర్‌లో బాలాత్రిపుర సుందరిదేవీగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

మహబూబ్‌నగర్‌లో అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

- మండపాల్లో కొలువుదీరిన అమ్మవారు
- ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు

విజయదశమిని పురస్కరించుకొని మహబూబ్‌నగర్, నా రాయణపేట జిల్లాల్లో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు గురు వారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా కేం ద్రాలతోపాటు వివిధ గ్రామాల్లో మండపాలు ఏర్పాటు చేసి అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారు మహాలక్ష్మీదేవీ, బాలాత్రిపు రసుందరదేవీ, ఉమాదేవీ, దుర్గాదేవీగా భక్తులకు దర్శన మిచ్చారు. నిర్వాహకులు భక్తుల కోసం ప్రసాద వితరణ కార్యక్రమాలు చేపట్టగా ఆలయాల వద్ద బతుకమ్మ వేడుక లు, సాం స్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, నిర్వాహకులు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. - నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, అక్టోబర్ 3

మహబూబ్‌నగర్‌లోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

జడ్చర్లలోని బాలాత్రిపురసుందరి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

ఊట్కూర్‌లో దుర్గామాత విగ్రహ ప్రతిష్ఠాపన పూజలో పాల్గొన్న భక్తులు

మహబూబ్‌నగర్‌లో వాసవీమాత అభరణాలను ఊరేగిస్తున్న భక్తులు

మిడ్జిల్ : ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

డిజిటల్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి రవికుమార్

జడ్చర్ల : అల్వాన్‌పల్లిలో డిజిటల్ సర్వేను పరిశీలిస్తున్న ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి రవినాయక్

భూత్పూర్, అక్టోబర్ 3 : ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వ హిస్తున్న డిజిటల్ కార్డుల కోసం నిర్వ హిస్తున్న సర్వేను అధికారులు పకడ్బం దీగా నిర్వ హించాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేకాధికారి రవినాయక్ కోరారు. గురువారం భూ త్పూర్ పట్టణంలోని 9వ వార్డులో ఆయన పర్య టించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేకు అధి కారులు వచ్చే ముందు రోజు ప్రజలకు స మాచారం ఇ వ్వాలని, కుటుంబ సభ్యుల లేటెస్ట్ గ్రూప్ ఫొటో తీయిం చుకోవాలని సూచించారు. ఆ ఫొటో చూ స్తే కుటుంబ సభ్యులు పరిస్థితి తెలియాలని తెలిపారు. అధికారులు వస్తున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు విధిగా ఇంట్లో ఉండి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో అద నపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, కమిషనర్ సురేందర్ రెడ్డి, వార్డు ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.

పైలట్ ప్రాజెక్టులుగా అల్వాన్‌పల్లి, జడ్చర్లలోని 24వ వార్డు

జడ్చర్ల, అక్టోబర్ 3 : రాష్ట్ర ప్రభుత్వం చేప ట్టిన కుటుంబ డిజిటల్ సర్వేను పకడ్బం దీగా నిర్వ హించాలని ఉమ్మడి జిల్లా ప్రత్యేకా ధికారి రవినాయక్ సూచించారు. గురు వారం జడ్చర్ల మున్సిపాలి టీలోని 24వ వార్డు, మండ లంలోని అల్వాన్‌పల్లిలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన కుటుంబ డిజిటల్ సర్వేను అదనపు కలెక్టర్ శివేంద్రప్ర తాప్, జెడ్పీ సీఈవో వెంక టరెడ్డితో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో తాసీల్దార్ బ్రహ్మం గౌడ్, కమిషనర్ రాజయ్య, ఎంపీడీవో విజయకుమార్, రాజా పుల్ ఎంపీడీవో మశ్చేందర్, వార్డు కౌన్సిలర్ ప్రశాం త్‌రెడ్డి, వార్డు అధికారులు ఉన్నారు.

గడువులోగా సర్వే పూర్తి చేయాలి

ఊట్కూర్, అక్టోబర్ 3: గ్రామంలో ఉన్న ప్రతి వ్యక్తిని కవర్ చేస్తూ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పకడ్బం దీగా నిర్వ హించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురు వారం ఆమె మండలంలోని కొత్తపల్లిలో పర్యటించారు. ఫ్యామిలీ డిజిటల్ పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికైన కొత్త పల్లిలో సర్వే ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరి శీలించి సర్వే బృందం సభ్యులకు సూచనలు చేశారు. గ్రామంలోని ప్రతి కుటుంబం, వ్యక్తిగత వివరాలు సేకరించి గడువు లోగా సర్వేను పూర్తి చేయాలన్నారు. ఫార్మాట్‌లో అడి గిన ప్రకారం సర్వేను పూర్తి చేయాలని, సందేహం ఉంటే టీం సభ్యులకు స్పష్టంగా అవగాహన కల్పించాలని ఎంపీడీవో ధనుంజయ గౌడ్ ఆదేశించారు. కార్యక్ర మంలో ఎంపీవో రాజు, తాసీల్దార్ సీనియర్ అసిస్టెంట్ రాఘవేంద్రా రెడ్డి, అంగన్‌వాడీ టీచర్ ఇందిర, వివిధ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

డిజిటల్ కార్డు సర్వే తనిఖీ

దామరగిద్ద, అక్టోబర్ 3: మండలంలోని అయ్యావా రిపల్లిలో నిర్వహించిన కుటుంబ డిజిటల్ కార్డు సర్వేను కలెక్టర్ సిక్తా పట్నాయక్ గురువారం తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సాయిలక్ష్మి, కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ సారిక

మంత్రి కొండాసురేఖ కేటీఆర్‌కు క్షమాపణ చెప్పాలి

జడ్చర్ల, అక్టోబర్ 3: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసి డెంట్ కేటీ ఆర్ సినీ హీరో హీరోయిన్ సమంత, నాగ చైతన్యపై రాష్ట్ర మంత్రి కొండాసురేఖ చేసిన ఆరోపణలను తక్షణమే ఉప సంహరిం చుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని బీఆర్ ఎస్ నాయకురాలు, జడ్చర్ల మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ సారిక డిమాండ్ చేశారు. గురువారం జడ్చర్లలోని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో సారికతోపాటు కౌన్సిలర్లు పుష్ప లత, జ్యోతికృష్ణారెడ్డి, లత, శ్రీశైలమ్మ మాట్లా డారు. మంత్రి కొండాసురేఖ మంత్రి పదవిలో ఉండి ఇలాంటి మాటలు మాట్లాడటం తగదన్నారు. అక్కినేని కుటుం బాన్ని రాజకీయాల్లోకి లాగడం తోపాటు కేటీఆర్‌పై నిరా ధారమైన ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. బాధ్యత గల పదవిలో ఉండి బాధ్య తారహితంగా మాట్లాడటం మంత్రి సురేఖకే చెల్లిందన్నారు. ఇప్ప టి కైనా మంత్రి కొండా సురేఖ తన తప్పును తెలుసుకుని అక్కినేని కుంటుంబానికి, కేటీఆర్‌కు బహిరంగ క్షమా పణ చెప్పాలని డిమాండ్ చేశారు.

కుటుంబ సర్వేకు సహకరించాలి : కలెక్టర్

మాదారంలో పర్యటిస్తున్న కలెక్టర్ విజయేందిరబోయి

హన్వాడ/మహబూ బ్‌నగర్ మున్సిపాలిటీ, అక్టోబర్ 3: కుటుంబ డిజిటల్ కార్డుల సర్వేకు ప్రజలు సహకరించా లని కలెక్టర్ విజయేందిర బోయి పేర్కొన్నారు. పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికే చేసిన హన్వాడ మండలం మాదా రంలో గురువారం నిర్వహిస్తున్న సర్వేను కలెక్టర్ ప్రారం భించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సర్వే బృందాల తోపాటు గ్రామంలోని పలు కుటుంబాల సభ్యులతో మాట్లా డారు. కుటుంబ సభ్యులు కోరిన ప్పుడు మాత్ర మే వేర్వేరుగా వివరాలు నింపాలన్నారు.

మహబూబ్‌నగర్‌లో ఆలస్యంగా ప్రారంభం

జిల్లా కేంద్రంలోని 37వ వార్డులో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి కుటుంబ డిజిటల్ కార్డుల సర్వేను పరిశీ లించారు. ఉదయం 10గంటలకే సర్వే అని తెలిపిన అధి కారులు మధ్యాహ్నం ఒంటిగంట తర్వాత ప్రారం భి చారు. ఉదయం నుంచి ఆయా ప్రాంతాల ప్రజలు, మున్సిపల్ ఆర్పీలు అధికారుల రాకకోసం నిరీక్షించారు. మధ్యాహ్న భోజన సమయంలో రైల్వే క్వార్టర్స్ సమీపం లోని ఒక ఇంటి వివరాలు టెంటేటివ్‌గా తీసుకుని పరిశీ లించారు. అనంతరం సాయంత్రం తిరిగి సర్వే ప్రారం భించారు. కార్యక్రమాల్లో మహబూ బ్‌నగర్ ఆర్డీవో నవీన్, తాసీల్దారు ఘన్సీరాం, డీటీ దేవేందర్, మున్సి పల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సస్యరక్షణ పద్ధతులు పాటించాలి

మహ్మదా బాద్, అక్టోబర్ 3: పంటల సాగులో సస్యర క్షణ పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయ అధి కారి నరేందర్ తెలిపారు. గురువారం మండలకేం ద్రంలో వరి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జింకులోపంతో పంట దిగుబడి తగ్గుతుందన్నారు. దీని నివార ణకు లీటరు నీటికి 2గ్రా ముల జింకు సల్ఫేట్ 5రోజుల వ్యవ ధిలో 2నుంచి 3సార్లు పిచికారీ చేయాలన్నారు.

ఏఎన్ఎం అదృశ్యం

నవాబ్‌పేట, అక్టోబర్ 3: మండలంలోని మరికల్‌కు చెందిన 21సంవత్సరాల ఏఎన్ఎం నర్సు అదృశ్య మై నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. మరికల్‌కు చెందిన యువకుడు శివ అదే గ్రామానికి చెం దిన యువ తి ప్రేమ వివాహం చేసుకున్నాడు. గత నెల 26వ తేదీన హైదరా బాద్‌లో ఇంటర్వ్యూ ఉందని చెప్పి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విధులు బహిష్కరించిన న్యాయవాదులు

జడ్చర్ల/మహబూబ్‌నగర్ విద్యావిభాగం, అక్టోబర్ 3 : న్యాయవా దులపై దాడులను నిరసిస్తూ గురువారం జడ్చర్లలో న్యాయవా దులు కోర్టు విధులను బహిష్కరించారు. హైదరా బాద్‌లోని మాద న్నపేట పోలీసులు న్యాయవాది సలీంపై దాడికి నిరసనగా కోర్టు విధులను బహిష్కరించినట్లు బార్‌అ సోసియేషన్ అధ్యక్షుడు జంగ య్య తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసి యేషన్ సభ్యులు యా ది రెడ్డి, శ్రీనివా స్‌గౌడ్ న్యాయవాదులు ఉన్నారు. మహ బూబ్‌నగ ర్‌లో జిల్లా కోర్టు ఎదుట న్యాయవాదులు నిరసన తెలిపారు. కార్య క్రమంలో న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి రామ్‌నాథ్ గౌడ్, కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో సత్తా చాటాలి

మహ బూబ్‌నగర్ అర్బన్, అక్టోబర్ 3 : రాష్ట్రస్థాయి 10వ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీలో జిల్లా జట్టు సత్తా చాటాలని ఒలింపిక్ జిల్లా అధ్యక్షుడు ఎన్పీ వెంకటేశ్, అథ్లెటిక్ ప్రధాన కార్యదర్శ శర త్ చంద్ర అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదా నంలో ఉమ్మడి జిల్లా జట్టు అథ్లెటిక్స్ ఎంపికలు నిర్వహించారు. ఎంపికైన క్రీడాకారులు అండర్-14, 16, 18, 20 విభాగాల్లోని బాలబాలికలు ఈనెల 7, 8వ తేదీలో వరంగల్ జిల్లాలో నిర్వహించే పోటీలో పా ల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ఆనంద్, సునీల్, సాధిక్‌అలీ, రమేశ్‌బాబు, శ్రీనివాసులు, రాజు పాల్గొన్నారు.

షీల్డ్ కవర్ టెండర్ల ఆహ్వానం

నారాయ ణపేట, అక్టోబర్ 3 : జిల్లాలో గ్రామ పంచాయతీల 2వ సాధారణ ఎన్నికలకు సంబంధించి బ్యాలెట్ పత్రాల ముద్ర ణకు అను భవం కలిగిన అఫ్‌సెట్ ప్రింటింగ్ ప్రెస్ యజమానుల నుంచి షీల్డ్ కవర్ టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు డీపీవో కృష్ణ గురువారం ప్రకటనలో తెలిపారు. టెండర్ ఫారాలను ఈనెల 7వ తేదీ మధ్యాహ్నం 2గంటల్లోగా డీపీవో కార్యాలయంలో అందజేయా లని పేర్కొన్నారు. 7వ తేదీ మధ్యాహ్నం 4గంటలకు షీల్డ్ కవర్ టెండర్ బాక్స్ తెరువబ డతుందని, వివరాలకు జిల్లా పంచాయతీ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

డీజేలు పెడితే కఠిన చర్యలు

నవా బ్‌పేట, అక్టోబర్ 3 : మండలంలో ఎక్కడైనా డీజేలు పెట్టి ప్రజ లను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుం టామని ఎస్సై విక్రమ్ తెలిపారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టే షన్‌లో గురు వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఎస్సై మాట్లా డారు. డీజేలను ప్రభుత్వం పూర్తిగా నిషేధించిందని, డీజే శబ్దాలతో ప్రజలు గుండెపోటు, విని కిడి లోపానికి గుర వుతున్నారని వివరిం చారు. ఎలాంటి విందులు, వినోదాలు, రాజకీయ పార్టీల ర్యాలీ లకు సైతం అనుమతి లేదన్నారు. గ్రామాల్లో ఎవరైనా డీజేలు పెడితే తమకు సమాచారం అందించాలని ఎస్సై సూచించారు.

క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలు

మహ బూబ్‌నగర్ అర్బన్, అక్టోబర్ 3 : 2023 నేషనల్ గేమ్స్‌లో పతకాలు సాధించిన క్రీడాకారులకు తెలంగాణ ప్రభుత్వం గురు వారం నగదు ప్రోత్సాహకాలను అంద జేసినట్లు డీవైఎస్‌వో శ్రీని వాస్ తెలిపారు. హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో నిర్వహిం చిన సీఎం కప్-2024 టార్చ్ రిలే ప్రారం భోత్సవంలో 2023లో నేషనల్ గేమ్స్‌లో మహ బూబ్‌నగర్ జిల్లా నుంచి 14 మంది క్రీడా కారులు నగదు ప్రోత్సాహకానికి ఎంపికైనట్లు తెలిపారు. జిమ్నాస్టి క్స్‌లో విజయలక్ష్మి రెండో ప్రైజ్, ఆర్చరీలో విష్ణువర్ధన్ రెండో ప్రైజ్, వెయిట్ లిఫ్టిం గ్‌లో శ్రీకాంత్, ఆర్చరీ సుజాతా థర్డ్ ప్రైజ్ అందు కోగా వాలీబాల్ నుంచి పదిమంది అందుకున్నట్లు చెప్పారు.

సెలవుల్లో అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ

నారాయణపేట, అక్టోబర్ 3 : దసరా సెల వుల కారణంగా ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ యోగేశ్ గౌతమ్ పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. పండు గల దృష్ట్యా చోరీల నియంత్ర ణకు పోలీసులతో నిఘా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాత్రిళ్లు వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నా మన్నారు. కాల నీలు, ఇంటి పరిసరాలు, షాపింగ్ మాల్స్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

మహిళల భద్రతే 'షీ టీమ్' లక్ష్యం

ఊట్కూర్, అక్టోబర్ 3 : మహి ళల భద్రతే 'షీ టీమ్' లక్ష్యమని షీ టీమ్ పోలీస్ బృందం సభ్యులు ప్రమీల, బాలరాజు అన్నారు. గురు వారం స్థానిక జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మహిళల భద్రత, సైబర్ క్రైం, ఆన్‌లైన్ మోసాలపై అవ గాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు సత్య నారాయణ, బసయ్య, మంజునాథ్, మహేశ్‌కుమార్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

భూత్పూర్, అక్టోబర్ 3 : రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందిన ఘటన గురువారం మండలంలోని తాటిపర్తి గ్రామ శివారులోని 44వ జాతీయ రహ దారిపై చోటు చేసుకున్నది. గురువారం మధ్యా హ్నం జడ్చర్ల నుంచి బైక్‌పై కుమ్మరి శివ, ఎల్లప్ప వస్తుండగా జరిగి న రోడ్డు ప్రమాదంలో శివ(35)కు తీవ్ర గా యాలు కాగా జిల్లా ద వా ఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఘ టనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

బైక్ అదుపుతప్పి మరొకరు..

మూసా పేట(అడ్డాకుల), అక్టోబర్ 3 : రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలైన సంఘటనపై గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాసులు, తెలిపారు. ఎస్సై, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంత పూరం జిల్లా తాడిపర్తి మండలంలోని కిషా పురం గ్రామానికి చెం దిన సాధిక్ వలి (27) షెక్‌దాదు కలిసి హైదరా బాద్ నుంచి బుధ వారం రాత్రి కర్నూల్ వైపు వెళ్తున్నారు. మార్గమధ్యలో అడ్డాకుల గ్రామం దాటిన తర్వాత స్నేహ చికెన్ పరిశ్రమ సమీపంలో బైక్ అదు పుతప్పి కింద పడి తీవ్ర గాయా లైనట్లు చెప్పారు. స్థానికులు ఇద్దరిని అంబులెన్స్‌లో వనపర్తి దవాఖానకు తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉందని తెలపడంతో అక్కడి నుంచి కుటుంబ సభ్యులు కర్నూల్ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొం దుతూ సాధిక్ వలి మృతిచెందినట్లు, షెక్ దాదు చికిత్స పొందు తు న్నట్లు తెలిపారు. ఈ విషయంపై కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

ఉరేసుకొని బాలిక ఆత్మహత్య

జడ్చర్ల, అక్టోబర్ 3 : మున్సిపాలిటీలోని హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన బాలిక స్ఫూర్తి (17) ఉరివేసుకుని ఆత్మహ్యకు పాల్పడినట్లు సీఐ ఆదిరెడ్డి తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన జంగిరెడ్డి, రాగజ్యోతికి ఇద్దరు కూతుళ్లు. చిన్న కూతురు స్ఫూర్తి మహబూబ్‌నగర్‌లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నది. ఈనెల 2వ తేదీన ఉదయం తల్లీకూతురు పెద్దల పండగ కోసం స్వగ్రామమైన బిజినేపల్లి మండలం మహదేవు నిపేటకు వెళ్లివచ్చారు. రాత్రి 12:40గంటల సమయంలో స్ఫూర్తి ఫ్యాన్‌కు ఉరేసుకోగా.. జడ్చర్ల ఏరియా దవాఖానకు తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

లారీ ఢీ : మహిళకు గాయాలు

జడ్చర్ల, అక్టోబర్ 3 : మున్సిపాలిటీలోని 44వ జాతీయరహదారిపై బుధవారం రాత్రి జరి గిన రోడ్డు ప్రమాదంలో మహి ళకు తీవ్ర గా యా లైనట్లు ఏఎస్సై విష్ణు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. మల్లె బోయిన్‌పల్లికి చెందిన అంజమ్మ(45) బధవారం రాత్రి జాతీ య రహ దారిపై హిమాలయ హోటల్ ఎదుట రోడ్డు దాటు తుండగా కర్నూల్ వైపు వచ్చిన లారీ ఢీకొట్టింది. దీంతో అంజమ్మ కుడికా లుకు గాయా మైంది. జిల్లా జనరల్ దవాఖానకు తరలించగా.. మెరు గైన చికిత్స కోసం ఉస్మాని యాకు తీసు కెళ్లారు. అంజమ్మ కుమార్తె అంకిత ఫిర్యాదు మేరకు కేసున మోదు చేసినట్లు ఏఎస్సై తెలిపారు.